నవతెలంగాణ
మెదక్
శనివారం | 15 మార్చి 2025 | www.navatelangana.com

జిన్నారంలో ఎన్ఎంఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్ఎమ్ఆర్‌టీం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు అంతకుముందు నీలం మధు ముదిరాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, గడ్డపోతారం మాజీ సర్పంచ్ నీరుడి శ్రీనివాస్, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, నాయకులు యనగండ్ల నరేంద్ర గౌడ్, నీలం శ్రీలత, శివనగర్ బత్తుల మహేష్, విష్ణుమూర్తి పల్నాటి భాస్కర్, నారబోయిన శ్రీనివాస్, ఊట్ల సుంకరబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

హెూలీ సంబరాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం హెూలీ పర్వదినాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకలను రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టీ.జీ.ఆర్.ఎస్.ఏ) అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని పెంచటమే కాకుండా, కార్యాలయంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తాయన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు హెూలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగుల జల్లుకోవడంలో ఉద్యోగులంతా మమేకమయ్యారు.

హుడా భూములు అన్యాక్రాంతం

- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జా
- సర్వేనెంబర్ 42, 44 లో రెచ్చిపోతున్న బిల్డర్లు, ప్రైవేట్ వ్యక్తులు
- ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు
- చూసి చూడనట్లుగా ప్రభుత్వ యంత్రాంగం
- విచారణ జరిపి భూ కబ్జాను అరికట్టాలని స్థానికుల వినతి



కాదేదీ కబ్జాకు అనర్హం అన్నట్లుగా తయారైంది బిల్డర్లు, రియల్టర్ల తీరు. ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు... అందులో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు ఆగేది లేదు అన్యాక్రాంతం చేయడమే పనిగా పెట్టుకున్నారు. కోట్లు విలవు చేసే భూముల్ని కబ్జా చేసిన అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వ భూముల కబ్జా గురించి పిర్యాదు చేసినా కనీసం పట్టించుకునే పాపాన పోవట్లేదు. పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిన బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు, ప్రయివేట్ వ్యక్తుల భూ దందాపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

పారిశ్రామిక ప్రాంతంగా విస్తరించిన బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. పరిశ్రమలు, పెద్ద పెద్ద భవన సముదాయాలు విస్తరిస్తున్నాయి. ఎక్కడైనా ప్రభుత్వ భూమి కనిపిస్తే ఏదో ఒక దొడ్డిదారిలో భూముల్ని కాజేయడం పరిపాటిగా మారింది. అందులో భాగంగానే బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో సర్వేనెంబర్ 42 హుడా భూములున్నాయి. సర్వేనెంబర్ 44లో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములున్నాయి. వీటిని కాజేసేందుకు కన్నేసిన కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారు. గతంలో 42 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలం హుడా కు కేటాయించారు. హుడా పర్యవేక్షణ లేకపోవడంతో అట్టి భూములును కొందరు ప్రైవేట్ వ్యక్తులు కాజేస్తున్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూములు కావడంతో అట్టి భూములపై కన్ను పెట్టారు. బిల్డర్లు, ప్రయివేట్ వ్యక్తులు సుమారు రెండు ఎకరాలకు పైగా కబ్జా చేశారు. సర్వే నెంబర్ 44లో 24 ఎకరాల 22 గుంటలు ప్రభుత్వ స్థలం ఉంది. ఇందులో ఒక ఎకరా స్థలం ఒక వ్యక్తి తనకున్న పలుకుబడిని ఉపయోగించి 4840 గజాల స్థలాన్ని 59 జీవో కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అట్టి స్థలాన్ని కమర్షియల్ గా ఉపయోగించుకుంటున్నారు. బొల్లారంలో 59 జీవో కింద నిరు పేదలు దరఖాస్తు చేసుకున్నా 75 గజాలు, 100 గజాల స్థలాల్నీ 59 జీవో ప్రకారం క్రమబద్ధీకరించలేదు. పేదలకు భూముల్ని క్రమబద్ధీకరించని అధికార యంత్రాంగం కొందరు వ్యక్తులకు మాత్రం ఎకరాల కొద్ది క్రమబద్ధీకరణ చేశారు. ఎకరాలకు ఎకరాలు ఏ విధంగా ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయించారో అధికారులకు తెలియాలి. మరోవైపు బొల్లారం శివారు ప్రాంతం సర్వేనెంబర్ 42లో హుడా ల్యాండ్‌లో సుమారు రెండు ఎకరాల 31 గుంటలు కబ్జా చేసి ప్రైవేట్ వెంచర్ వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సదరు వ్యక్తులు స్థానిక అధికారులతో కుమ్మక్కై, యదేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను పరిరక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడాలి

-సీనియర్ కాంగ్రెస్ నేత, ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి



బొల్లారంలోని సర్వేనెంబర్ 42, 44 లో ప్రభుత్వ భూములు అన్ని క్రాంతమవుతున్నాయి ఈ విషయమై గతంలో బొల్లారం మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వోకి ఆర్డీఓకి 12 పేజీలతో కూడిన సాక్ష్యా ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చేయాలన్నదే తమ అభిమతం అని అన్నారు . ప్రభుత్వ స్థలాల కాపాడే బాధ్యత అధికారులపై ఉందని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి చర్యలు చేపట్టి కబ్జాకు గురైన కోట్లాది రూపాయల భూమిని స్వాధీనం చేసుకొని ప్రజల అవసరాలకు ఉపయోగించాలని ఆయన అన్నారు.

హెూలీ పండుగ పూట విషాదం





నవతెలంగాణ-న్యాల్ కల్

సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలంలో హెూలీ పండుగ పూట విషాదం నెలకొంది. మండలంలోని వడ్డీ గ్రామ యువకుడు శివకుమార్ (19) ఐదుగురు స్నేహితులతో కలిసి శంశోల్లాపూర్ గ్రామ శివారులో సరదాకోసం వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు శివకుమార్ నీటిలో మునిగి మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే గా గ్రామస్తులు, హద్నూర్ పోలీసులు నీటిలో మునిగిపోయిన శివకుమార్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టినప్పటికి శుక్రవారం సాయంత్రం వరకు మృతదేహం లభ్యం కాలేదు. శివకుమార్ ఓపెన్ ఇంటర్ చదువుతున్నాడని గ్రామస్తులు తెలిపారు. హెూలీ పండుగ పండుగ పూట విషాదం నెలకొనడంతో కుటుంబీకులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరయ్యారు .

చెరువులో చేపల వేటకు వెళ్లి మృతి



నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్ గ్రామ చెరువులో చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన వెంకట్ చేపలు పట్టుకొని వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం హద్నూర్ చెరువులో వడ్డే వెంకట్ మృతదేహం తేలిందని అందిన సమాచారం మేరకు హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ సంఘటన స్థలాన్ని చేరుకున్నాడు. మృతదేహాన్ని చెరువుల నుంచి బయటికి తీశారు. మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజు లాగానే చెరువులో చేపలు పట్టుకునేందుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు చేపలు పట్టేవల కాళ్లకు చిక్కుకోవడం చెరువులో పడి నీటిలో మునిగి చనిపోయినట్టు తెలిసింది. మృతుడి కుటుంబీకుల తల్లి పులమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా హెూలీ పండుగ





నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతి నగర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో శుక్రవారం ప్రజలు హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి నివాసంలో హెూలీ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామచంద్రాపురం, భారతి నగర్ కార్పొరేటర్లు పుష్ప నాగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి వివిధ కాలనీలలో జరిగిన హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్ హెూలీ సంబరాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకతీతంగా అన్ని మతాలకు చెందిన ప్రజలు హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.



సంగారెడ్డి పట్టణంలోని మహనీయులు జ్యోతిరావు పులే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రాహల వద్ద పేరుక పోయిన చెత్తచెదారం, మద్యం ప్రియులకు అడ్డగా మారిన వైనం. పట్టించుకోని అధికారులు...

ప్రపంచ మానవాళికి విముక్తి మార్గం చూపిన కారల్ మార్క్స్

- మార్క్సిజమే అజేయం
- సీపీఎం ఆధ్వర్యంలో మార్క్స్ వర్ధంతి సందర్భంగా నివాళి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ మానవాళికి విముక్తి మార్గం సూచించిన మహనేత కార్ల్ మార్క్స్ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. మార్క్స్ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ దోపిడీ వర్గాన్ని మార్క్స్ తన రచనలతో గడగడలాడించారని తెలిపారు. కమ్యూనిజంతోనే సమాజంలో అసమానతలు పోయి సమసమాజ నిర్మాణం జరుగుతుందని మార్క్స్ విశ్లేషించినట్టు చెప్పారు. మార్క్స్ ప్రపంచ కార్మికవర్గానికి దాస్ కాపిటల్, పెట్టుబడి గ్రంథాలను అందించారని కార్మిక వర్గం దోపిడీకి ఎలా గురవుతుందో చెప్పి, దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని చైతన్యం కలిగించారన్నారు. ప్రాణ స్నేహితులైన మార్క్స్, ఎంగెల్స్ చనిపోయే వరకు ప్రపంచంలో కార్మిక వర్గం పక్షాన ఎన్నో రచనలు చేసి కార్మిక వర్గ విముక్తికి తోడ్పడ్డారన్నారు. ఆనాడు మార్క్స్ చెప్పినట్టుగా నేడు ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో ఉన్న తరుణంలో దీని నుంచి గట్టెక్కేందుకు మార్క్స్ పెట్టుబడిలో ఎక్కడైనా చెప్పి ఉంటాడని పెట్టుబడిదారులు, మతాధిపతులు సైతం మార్క్స్ గ్రంథాన్ని అధ్యయనం చేశారన్నారు. మార్క్స్ సిద్ధాంతం దోపిడీ అంతం అయ్యే వరకు చెక్కుచెదరదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కార్మిక వర్గాన్ని తీవ్రంగా దోపిడీ చేస్తోందన్నారు. కార్మికవర్గం మీద దాడులు పెరిగాయన్నారు. దేశంలో మోడీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాల వల్ల దేశంలో కార్మిక కర్షకులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మోడీ ప్రభుత్వం దోపిడీదారులకు కొమ్ముకాస్తూ దేశంలో ప్రజల మధ్య అంతరాలు తీవ్రంగా పెంచిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, మానిక్, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్ రావు, ప్రవీణ్, మహిపాల్, రేవంత్ కుమార్, కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 ఉద్యోగంలో ప్రతిభ చాటిన దినేష్

- మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం
- స్టేట్‌లో 80వ ర్యాంక్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన తాటిపాముల గంగారం-వనజ దంపతులకు ముగ్గురు సంతానం. దినేష్ తండ్రి 2020లో అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. తల్లిదండ్రుల కష్టాలను చూసి చలించి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని అనుకున్నాడు. కసితో అన్నదమ్ముల సహకారం తీసుకొని, పట్టుదలతో గ్రూప్ త్రీకి ప్రిపేర్ అయ్యాడు. 2024 డిసెంబర్‌లో గ్రూప్ 4 ఫలితాల్లో సిద్దిపేట జిల్లాలో 32వ ర్యాంకు సాధించాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి, మర్కుక్ తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే 2025లోనే గ్రూప్3 రాష్ట్రంలోనే 80 ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. 2019 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఫిజిక్స్ పూర్తి చేశాడు. ప్రస్తుతం గ్రూప్ త్రీలో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రూప్-3లో వడ్లకొండ సచిన్‌కు రాష్ట్ర 23వ ర్యాంక్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణానికి చెందిన వడ్లకొండ సచిన్ గ్రూప్ -3లో రాష్ట్రస్థాయిలో 23వ ర్యాంక్‌ను సాధించారు. గతంలో విడుదలైన గ్రూప్-2 పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించాడు. గ్రూప్-3లో రాష్ట్రస్థాయిలో మంచిర్యాంకు రావడంతో ఆయనను పలువురు అభినందించారు.

బైక్ చెట్టుకు ఢీకొని యువకుడు మృతి



నవతెలంగాణ-తొగుట

ప్రమాదవశాత్తు బైకు చెట్టుకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వెంక ట్రావు పేట గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన విరాల ప్రకారం గ్రామానికి చెందిన బెజ్జనమైన కిష్టయ్య పెద్ద కుమారుడు ప్రశాంత్ (28) రోడ్డు పక్కన బైకు చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. సాయంత్రం ద్విచక్ర వాహనం మీద వెంకట్రావు పేట శివారులోని క్యాస భూమానంధం వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవ శాత్తు బైక్ చెట్టుకు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్‌ను గజ్వెల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. చిన్న వయసులోనే ప్రశాంత్ అకాల మరణం చెందడం జీర్ణించుకోలేక పోతున్నామని గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. ప్రశాంత్‌కు భార్య వర్షిణితో పాటు, కుమార్తె శన్విక, కుమారుడు శశాంక్ ఉన్నారు. గజ్వెల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారి కుటుంబాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు. ప్రశాంత్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులు తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన నమాజ్ ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ సర్పంచ్ పండరి,గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు పీరయ్య చంద్రప్ప స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, హనుమాన్లు, ముస్లిం సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.



ఘనంగా హెూలీ సంబరాలు

నవతెలంగాణ- జోగిపేట

అందోల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలతోపాటు అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆయా అవార్డుల్లో శుక్రవారం చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు. తీరొక్క రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ చిన్నపిల్లల కేరింతలతో సంతోషంగా గడిపారు. ప్రధాన వీధుల గుండా యువకులు పెద్ద ఎత్తున ఒక దగ్గర కూడుకొని హెూలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య చేసుకున్నారు. జోగిపేటలోని బృందావన్ కాలనీ, క్రాంతి యువజన సంఘం, వీరా హనుమాన్ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దలు యువకులు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-సదాశివపేట

శుక్రవారం నాడు హోలీ సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన బందోబస్తును జిల్లా పరితోష్ పంకజ్ పర్యవేక్షించారు. అనంతరం సదాశివపేట పోలీస్ స్టేషన్ సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ తగ్గించాలని ఎస్ హెచ్ ఓ కు సూచన చేశారు. ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలని, ఫిర్యాదుదారుని సమస్యను ఓపిగ్గా విని, సత్వర న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు.

హోలీ సంబరాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో రామ్ మందిర్ వద్ద ఏర్పాటుచేసిన హోలీ సంబరాలలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, చిన్ననాటి స్నేహితులతో ఉల్లాసంగా ఉత్సాహంగా డప్పు కొడుతూ స్టెప్పులు వేస్తూ రంగులు రుద్దుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ హోలీ సంబరాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, యాదగిరి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాదయాత్ర



నవతెలంగాణ-న్యాల్‌కల్

విశ్వ మానవ ధర్మ ప్రచార భక్తులకు ప్రజలకు ప్రశాంతత నెలకొల్పేందుకు బర్దిపూర్ అవధూత గిరి మహారాజు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. హద్నూర్, న్యామతబాద్, గ్రామ చౌరస్తాల వద్దకు రాగానే పాదయాత్రకు బర్దిపూర్ సిద్దేశ్వర మహారాజ్, విశ్వ నందగిరి మహారాజ్‌లకు స్థానిక భక్తులు పాదయాత్రకు స్వాగతించి దర్శించుకున్నారు. అనంతరం కొత్తూరు (బి) మీదుగా పాదయాత్ర బయలుదేరింది. పాదయాత్రకు పల్లకి సేవకు స్థానికులతో పలువురు భజన సంకీర్తనలతో భక్తులు నిర్వాహకులు స్థానికులు తరలి వెళ్లారు. ప్రతి ఏటా విశ్వ మానవ ఆధ్యాత్మిక ప్రశాంతత నెలకొంటుందని పాదయాత్ర కొనసాగిస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

- ఖేడ్ భీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారం



నవతెలంగాణ-కల్హేర్,

మనూర్ మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఈ నెల 27వ తేదీన చేపట్టిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని భీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారం కోరారు. ఈ మేరకు అన్ని మండలాలలోని అన్ని గ్రామాలలోని అంబేద్కర్, కేవీపీఎస్, దళిత, బహుజన ప్రజా సంఘాల సభ్యులకు తుకారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు, కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు బాబురావు, రాపర్తి రత్నయ్య ప్రభాకర్, పేతురు, సత్తెమ్మ ప్రేమల, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కూడళ్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

హోలీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాటను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటు విధులను నిర్వర్తించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించి, ప్రమాదాలు చోటు చేసుకోకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తూ... ఉండాలని తెలియజేశారు.

జోగిపేటలో నిరసన



నవతెలంగాణ-జోగిపేట

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని పట్టణంలో పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం శుక్రవారం జోగిపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డిబి నాగభూషణం మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూనీ చేసి జగదీశ్వర్ రెడ్డిపై సస్పెన్షన్ విధించారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వేటు వేయడం సిగ్గు చేటన్నారు. జగదీశ్వర్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, శంకర్, దుర్గేశ్, ఖాజా పాషా, రొయ్యల సత్యం, పరిపూర్ణం, లక్ష్మణ్, ఖలీల్, రఫిక్, బబ్లూ, నదులపుర్ మొగులయ్య, మణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- ఏర్పాటు చేసిన జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్



నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని ముద్దాయి పేట గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ప్రస్తుత జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమల్ రెడ్డి గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతోపాటు భోజనాలు ఏర్పాటు చేశారు. కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవడంలోనే నిజమైన సంతోషం ఉందని ఆయన పేర్కొన్నారు. భగవంతుడు ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉంచాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఖిజర్ పాషా, సలీం పాషా, జాకీర్ పాష, పాషా పటేల్, మాక్బూల్ పటేల్, అలీముద్దీన్, జావిద్ పాషా, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్ర ంలో ఆల్ ఇండియా అంబే ద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబ రాలు కొత్త బస్టాండ్ వద్దగల కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ , గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపురం జగన్ జిల్లా నాయకులు దండు, నందకిషోర్, మన్నె సాగర్, సురేష్, యాదగిరి, బీఎస్పీ వినోద్,ఉదయ్, ప్రమోద్, పురుషోత్తం, రమేష్, నగేష్, సురేష్, సునీల్ గవాస్కర్, రమణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో..

పట్టణంలోని సరస్వతి నగర్, డ్రైవర్స్ కాలనీ, ఇందిరా కాలనీ బై పాస్ బాలాజీ నగర్ లో హోలీ సందర్భంగా యువత చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలు ఉత్సాహం గా చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. డ్రైవర్స్ కాలనీ, ఇందిరా కాలనీలో కాముని దహనం చేసి తెల్లవారి హోలీ వేడుకలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, జయం యుత్ సభ్యులు కోడిదే మహేష్ కుమార్, టీ. రాజు, సునీల్, అనిల్, సుమన్, శ్రీకాంత్, సుభాష్, ప్రసాద్ ప్రమోద్, వినోద్, పవన్, కిట్టు, మనీల్, శ్రీకాంత్, కృష్ణ, ఉట్టేజ్ హన్మంత్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని జూబ్లీ క్లబ్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు అందరూ రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. హోలీ సంబరాల్లో మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, భార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, న్యాయవాదులు భూపాల్ రెడ్డి, జ్యానోబా రాజ్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, దత్తాత్రేయ, మహేష్, నందు పాటిల్, నర్సింగ్ రావు, బాబు రాథోడ్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సరఫరాకు
లీకేజీల గండం



- వాటర్ సప్లైకి తరచూ ఇబ్బందులు
- లీకేజీలపై దృష్టి పెట్టని అధికారులు
- మాటలకే పరిమితమైన సమ్మర్ యాక్షన్ ప్లాన్
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం

లీకేజీల గండం తప్పేటట్టు లేదు. దీంతో ఎండాకాలం తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మండలంలోని చాలా గ్రామాలలో లీకేజీల సమస్యలు ఏర్పడుతున్నాయి. వాటిని అరికట్టడంపై అధికారులు పెద్దగా దృష్టి సాధించడం లేదని తెలుస్తుంది. ఫలితంగా గ్రామాలలోని రోడ్లపై త్రాగునీరు పారుతోంది. ప్రతి సంవత్సరం ఎండాకాలం దృష్ట్యా అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో సరైన పకడ్బందీ యాక్షన్ ప్లాన్ లేక అది కేవలం అధికారులు, నాయకుల సమీక్షలకు మాత్రమే పరిమితమవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పకడ్బందీ చర్యలేవి..?

తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో గత ప్రభుత్వం నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకుల నుంచి వేసిన పైప్‌లైన్ లీకేజీలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఏండ్లు గడుస్తున్నా వాటిని మరమ్మత్తులు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు లేకపోలేదు. అంతేకాకుండా భగీరథ పథకం ద్వారా నిర్మించిన నల్ల కనెక్షన్లకు సరైన ట్యాబులు లేక నీరంతా వృధాగానే పారుతుంది. ఫలితంగా ట్యాంకులు ఖాళీ అవుతున్నాయి. ప్రజల అవసరాలకు సరిపడా నీరు అందడం లేదు.

మినీ ట్యాంకుల జాడేది..?

మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలలో ఐదు నుంచి ఆరు సింగిల్ ఫేస్ బోరు బావులు ఉన్నాయి. ఈ బోరు బావుల ద్వారా ప్రజలు నిరంతరం తాగునీటి అవసరాలకు తీర్చుకుంటున్నారు. కరెంటు ఉన్నంత వరకు నిరంతరంగా ఇవి ఆన్ చేసి ఉండడంతో నీరంతా వృధాగాపారుతోంది. ఈ నీటిని అరికట్టాలంటే ప్రతి సింగిల్ ఫేస్ బోరు బావి దగ్గర ఒక మినీ ట్యాంకును నిర్మించాలి. దీనికి ఒక సమయ వేళను పెట్టినట్లయితే నీటి వృధాను అరికట్టవచ్చు. ఆ దిశగా అధికారులు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో నిర్మించిన ట్యాంకులకు మరమ్మత్తులు లేక నీరంతా పాచు పట్టి ట్యాంకులన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయి. వాటికి సరైన ట్యాబులు లేక మంచినీరు వృధాగా పారుతుంది.

అరికట్టకపోతే పెను ప్రమాదమే..

లీకేజీల సమస్యలను అరికట్టకపోతే తాగునీటికి పెను ప్రమాదం తప్పేటట్లు లేదు. లీకేజీల సమస్యతో పాటు వాల్వ్‌ల రిపేర్లు, స్టార్టర్ల రిపేర్లు వంటి సమస్యలు వేధిస్తున్నాయి. దీంతో తరచూ నీటి సరఫరాను నిలిపేస్తున్నారు. ఫలితంగా ప్రతిరోజు వాటర్ సప్లై మాటలకే పరిమితం అవుతోంది. ప్రతి సంవత్సరం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పేరిట హడావిడి చేస్తున్నా ఆ తరువాత సమస్యను పరిష్కరించలేకపోతున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తప్పడం లేదు. గత సంవత్సరం కూడా ఇదే జరిగిందనే ఆరోపణలున్నాయి. ఇదిలాఉంటే మరికొద్ది రోజుల్లోనే ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. అందుకు అనుగుణంగా పైప్ లైన్ లీకేజీలు, స్టార్టర్ మోటర్ రిపేర్లు, ట్యాబ్ ఫిట్టింగ్లు వంటి సమస్యలను పరిష్కరించకుండా ఉంటే ప్రజలు తాగునీటి ఇబ్బందులు తప్పేటట్టు లేవనే పరిస్థితులు లేకపోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల వారిగా సమ్మర్ యాక్షన్ పగడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు ఎండా కాలం తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా హోలీ సంబరాలు





















నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోలీసు గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని అధికారులకు సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభ్కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో చేసుకోవాలని సూచించారు. బలవంతపు రంగులు పూయడం, మద్యం తాగి, వాహనాలు నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు.మద్యం సేవించి చెరువులు, కుంటలకు వెళ్లరాదని, జలాశయాల వద్ద లోతట్టు ప్రాంతాలలో తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో శుక్రవారం హోలీ పండుగ పర్వదినం సందర్భంగా స్థానిక ప్రజలు నాయకులు యువత ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు ఆనందంగా రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ఊరేగింపుగా డబ్బు చప్పుల్ల తో యువత ఉత్సాహంగా కేరింతల మధ్య ఆనందంగా పండగ వాతావరణాన్ని చిన్న పెద్దలు అందరు కలిసి వేడుకలు చేసుకున్నారు. మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బొల్లారం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత, జిన్నారం వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ గంగు రమేష్, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదారం కళాలి , రాజు గౌడ్, బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, మంత్రి గుంట మాజీ ఉప సర్పంచ్ ఆది ఎల్లయ్యలు మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలో శుక్రవారం హోలీ పండగను సాంప్రదాయ పద్ధతిలో సహజ సిద్ధమైన రంగులు చల్లుతూ ఉత్సాహంగా గడిపారు. ఒకరికొకరు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రేమానురాగాలతో ఎంతో సంతోషంగా యువకులు, చిన్నపిల్లలు కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా సంబరాలు చేసుకున్నారు.

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మనూర్ మండల కేంద్రాలతో పాటు పరధిలోని గ్రామాలలో శుక్రవారం హోలీ పండుగ వేడుకలను చేసుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-న్యాల్ కల్

న్యాల్‌కల్, మెటల్ కుంట, వడ్డీ, రేజింతల్, వివిధ గ్రామాల్లో హోలీ పండుగ సంబరాలు యువకులు చిన్నారులు ఒకరికొకరు రంగులు చల్లుకొని పండుగ చేసుకున్నారు. వీధుల గుండా డప్పు చప్పులతో కేరింతలతో ఉట్టిని పగలగొట్టేందుకు ఆసక్తి చూపారు. అలాగే మల్గిలో ఏపీజే అబ్దుల్ కలాం ట్యూషన్ సెంటర్ ప్రొఫెసర్ జె.అనిల్ హోలీ సంబరాలు నిర్వహించారు . ఉట్టి కోట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు . హోలీ సంబరాల్లో యువకులు, మాజీ సర్పంచ్ జే . మారుతి ఆయా గ్రామస్తులు యువకులు చిన్నారులు పాల్గొన్నారు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా హైందవ సోదరులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హ్యాపీ హోలీ అంటూ నినాదాలు చేశారు. పట్టణంలోని ఆర్య నగర్, ఆదర్శ్ నగర్,,శాంతినగర్, మాణిక్ ప్రభు వీధి, హనుమాన్ మందిర్‌లలో యువకులు భారీ సంఖ్యలో డీజేలు పెట్టి నృత్యాలు చేస్తూ హోలీ సంబరాలను నిర్వహించారు. పలుచోట్ల ఉట్టిలను కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. బంజారా నాయకులు బంజారా భవన్లో నృత్యాలతో హోలీ పండుగను నిర్వహించారు. ఆనంతరం ఒకరికి ఒకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు మసీదుల వద్ద ప్రత్యేక బందోబస్తులు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ - మునిపల్లి

అధర్మంపై సాధించిన విజయానికి ప్రతికగా హోలీ పండుగ, మండలంలో పలు గ్రామాలలో హోలీ పండుగ సంబరాలు ప్రజలు నాయకులు చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఆనందముతో రంగులు చల్లుకుంటూ పండగ జరుపుకున్నారు, వారు పండుగను గూర్చి ఈ పండగ అధర్మంపై సాధించిన విజయానికి ప్రతికగా కామదహనం నిర్వహించిన అనంతరం ప్రతి ఒక్కరు తెలియని ఆనందంతో వయసుతో సంబంధం లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందంతో పండగ జరుపుకుంటారు అని పలువురు పెద్దలు తెలియజేస్తున్నారు.

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో 12వ వార్డు ప్రజలు, ఉషా కిరణ్ యూత్ సభ్యులందరితో కలిసి హోలీ పండుగను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా పులిమామిడి రాజు రాష్ట్ర ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు మాట్లాడుతూ హోలీ పండుగ అనేది చెడుపై మంచి విజయాన్ని సాధించిన ప్రతీకగా మనం కామదహనం చేసి ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో కుల మతాలకతీకంగా కలిసిమెలిసి ఉండాలని ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలతో ఈ రంగులను చల్లుకుంటూ హోలీ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా కిరణ్ యూత్ సభ్యులు చీలం సురేష్, వెంకట్, రాగం వేణు, అనిల్, వినయ్, సుబ్బు, వడ్ల సతీష్, శివ, కృష్ణ, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామంలో శుక్రవారం జరిగిన హోలీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి హోలీ సంబరాలు నిర్వహించారు. ప్రజలకు రంగులు చల్లుతూ మాజీ ఎమ్మెల్యే పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు, సివిల్ కాంట్రాక్టర్ ప్రశాంత్ సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో హోలీ పండుగ వేడుకలను నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి పరిసర గ్రామాల నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, పొన్నబోయిన వేణులు వివిధ గ్రామాల ధర్మకర్తలు నాయకులతో కలిసి హోలీ ఉత్సవాలను నిర్వహించారు. ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

- సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మున్సిపా లిటీకి చెందిన తొలిచుక్క నాగరాజు, చిత్తరి మహేష్ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, కష్టకాలంలో అండగా ఉంటానని భరోసా కల్పించి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మొగులయ్య, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆంజనేయులు, బాల్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 15 మార్చి 2025 | www.navatelangana.com

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ అన్యాయం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్



నవతెలంగాణ-శివ్వంపేట

ఏకపక్షంగా వ్యవహరిస్తూ శాసనసభ నుంచి మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం అన్యాయమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులలో ఒకరైన స్పీకర్ అధికార పక్షానికే వత్తాసు పలుకుతూ ప్రభుత్వం సూచించిన విధంగా సభను నడిపించడం సిగ్గు చేటని ఆయన అన్నారు. శాసనసభలో స్పీకర్ అంటే అన్ని పార్టీల శాసనసభ్యులను సమానంగా చూడాలని కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్న స్పీకర్ ప్రసాద్ కుమార్ ఏక పక్షంగా వ్యవహరించడం, స్పీకరే సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం విడ్డురంగా ఉందని, సభ సంప్రదాయలను తుంగలో తొక్కుతున్నారన్న విషయంపై ప్రశ్నించిన జగదీష్ రెడ్డిని శాసనసభ మర్యాదలకు భంగం కలిగించారాని అనడం సిగ్గు చేటని ప్రశ్నించడమే జగదీష్ రెడ్డి చేసిన పాపమా అని ఆయన ప్రశ్నించారు. స్పీకర్ అంటే శాసనసభలో హుందాగా వ్యవహరించాల్సింది పోయి ఒక నియంతల వ్యవహరించడం మంచి పద్దతి కాదని, ఇప్పటికైన శాసనసభ కార్యదర్శి, సభ వ్యవహారాల కార్యదర్శి పునరాలోచించి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

- జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని స్పీకర్ సస్పెండ్ చేయడం సరైంది కాదని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, పంబళ్ల బిక్షపతి, సూరారం నరసింహులు, నర్సింగ్ రావు, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

కబడ్డీ జాతీయ పోటీలకు ఇరువురు ఎంపిక





నవతెలంగాణ-పాపన్నపేట

సబ్ జూనియర్ గర్ల్స్ అండ్ బాయ్స్ విభాగంలో బాచుపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ కబడ్డీ అకాడమీకి మెదక్ జిల్లా నుంచి ఇరువురు ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ మధుసూ దన్ రెడ్డి, సెక్రటరీ రమేష్ వెల్లడించారు. బాలికల విభాగంలో రాధిక బాలుర విభాగంలో నరేందర్లు ఇటీవల వికారాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని నేషనల్ క్యాప్‌కు ఎంపికయ్యారని వారు వివరించారు.

నేటి నుంచి మాల పోచమ్మ పండగ ఉత్సవాలు



నవతెలంగాణ-నిజాంపేట


మాలల కుల దైవమైన మాలపోచమ్మ పండగ ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభమవుతున్నట్లు మాల సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మాలపోచమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయం వద్ద హెూమగుండం కాల్చడం, రాత్రి అమ్మవారికి బోనాలు సమర్పించడం, ఆదివారం అమ్మవారి కళ్యాణం, గావు పట్టుట, చివరి రోజు ఒగ్గు కథతో ముగింపు కార్యక్రమం ఉంటుందని మాల సంఘం సభ్యులు పేర్కొన్నారు.





సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా కారల్ మార్క్స్ 140వ వర్ధంతి

- మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ





నవతెలంగాణ-మెదక్ టౌన్

విప్లవ తాత్వికుడు, విముక్తి మార్గదార్శనికుడు కారల్ మార్క్స్ 140వ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మార్క్స్ చిత్ర పటానికి మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని కోరుకున మహనీయుడు కారల్ మార్క్స్ అని అన్నారు. 19వ శతాబ్దంలో పుట్టిన కారల్ మార్క్స్ సిద్ధాంతాలు 20వ శతాబ్దాన్ని అనన్య సామాన్యంగా తృతీయ షో 21వ శతాబ్దంలో పునర్జీవం పొందడానికి కారణమైనాయని గుర్తు చేశారు. మార్క్స్ రాసిన పెట్టుబడి గ్రంథంతో పాలకవర్గాల్లో పెట్టుబడుదారుల్లో గుబులు మొదలైందన్నారు. ప్రపంచాన్ని మార్చాలంటూ విప్లవ శంఖం పూరించిన సైద్ధాంతికుడు అన్నారు. పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను గుర్తించి మహనీయుడన్నారు. పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను అనేక విధాలుగా దోచుకుంటుంటే దోపిడి విధానాన్ని కనిపెట్టిన మహా మనిషిన్నారు. కార్మికుల శ్రమ వల్ల పెట్టుబడిదారులు ఎలా కోటీశ్వరులు అవుతున్నారో సిద్ధాంతాల రూపం ఇచ్చిన గ్రంథకర్త అన్నారు. అనేక దేశాలు ఆయన పెట్టుబడి గ్రంథాన్ని చదవడానికి, పరిష్కార మార్గాలు కనుక్కోవడానికి పెట్టుబడి గ్రంథాన్ని చదువుతూ అనుసరిస్తురన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్ల తప్ప అని కార్మికుల పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ప్రపంచ చరిత్ర అంతా పోరాటాల చరిత్రేని తేల్చి చెప్పారన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థల పరిణామ క్రమాన్ని జమిలిగా చూడాలని, తార్కిక, భౌతిక వాద సూత్రాన్ని అన్వయించారు. మనిషి పుట్టుకతో స్వేచ్ఛ జీవి గాని, ప్రతి చోట బానిసగా బంది అయి ఉంటాడనన్నారు. వందేళ్ళలో ప్రపంచం ఎలా మారింది, మారుతున్నది పరిశీలనగా నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేయాలన్నారు. ప్రపంచ దేశాల్లో అన్ని చోట్ల కన్నా ఎక్కువగా అమెరికాలో ఆర్థిక కేంద్రీకరణ ఎలా పెరుగుతున్న తీరుపై తీవ్ర హెచ్చరికలు చేస్తూ వీటిపై ఆయన చెప్పిన వర్గ పోరాటాలు ప్రజ్వరిల్లడం తధ్యమని చెప్పారు. అనేక మంది తత్వ శాస్త్రవేత్తలు ప్రపంచాన్ని అధ్యయనం చేసినప్పటికి, గతి తార్కిక పద్ధతుల్లో శ్రమ దోపిడీకి గురైన కార్మిక వర్గాన్ని పోరాట రూపంగా మల్చి, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించి, మొదటిసారిగా పారీస్‌లో సోషలిస్టు విప్లవాన్ని సాధించారన్నారు. కార్మికుల శ్రమను దోచుకోవడానికి చట్టాలను మార్చి కార్మికులను బానిసలుగా మార్చుతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలను చైతన్యవంతం చేసే విధంగా మార్క్స్ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ఉద్యమాలను, పోరాటాలు మరింత ఉధృతంగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరింకల మల్లేశం, నాయకులు సత్యం, రాణి, తదితరులు పాల్గొన్నారు.

హెూలీ పండుగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

- అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ సంబరాలు
- ఉద్యోగులతో కలిసి హెూలీ ఆడిన అదనపు కలెక్టర్ నగేష్
- హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నాం





నవతెలంగాణ-మెదక్ టౌన్

హెూలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం హెూలీ పండుగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయ అధికారుల సిబ్బందితో కలిసి రంగులు పూసుకుని హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు. ప్రజలు హెూలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, గోదావరిలో స్నానాలకు వెళ్ళొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హెూలీ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి

- మెదక్ ఆర్డీవో రమాదేవి



నవతెలంగాణ-మెదక్ టౌన్

హెూలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు. హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఆర్డిఓ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో లిఆర్డీవో కార్యాలయ సిబ్బందితో కలిసి ఆర్డిఓ పాల్గొని ఆనందోత్సవాలతో రంగుల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హెూలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హెూలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో ఆర్డీఓ రమాదేవి క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులుకు మర్యాదపూర్వకంగా రంగు బొట్టు పెట్టారు. అలాగే వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం అలాయ్ బలాయ్ తీసుకొని ధూం ధాంగా సంబరాలు చేసుకున్నారు.

అనుబంధం, ఐక్యత, ప్రేమ ఇవన్నీ కలిస్తేనే హోలీ



నవతెలంగాణ-శివ్వంపేట

అనుబంధం, ఐక్యత, ప్రేమ ఇవన్నీ కలిస్తేనే హోలీ.. ఇంతటి ఆనందమయమైన హోలీ రంగుల పండగను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పిల్లుట్ల, పాంబండ, దొంతి, మగ్దుంపూర్, ఉసిరికపల్లి, శివ్వంపేట, చిన్నగొట్టిముక్కుల, తిమ్మాపూర్, తదితర గ్రామాలలో పండగ వేడుకలను డప్పుచప్పుళ్ళ మధ్య బ్యాండ్ సౌండ్ మధ్య ఘనంగా నిర్వహించగా యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ చంద్రాగౌడ్, జెడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ లాయక్, బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, ఆలయ కమిటీ చైర్మెన్ శివకుమార్, పీఎసీఎస్ చైర్మెన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, వరాల గణేష్, షేక్ అలీ, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కొడకంచి రవీందర్ గౌడ్, మండల ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

నర్సాపూర్‌లో హెూలీ పండుగ సంబరాలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో హోలీ పండగ సంబరాలు శుక్రవారం అంబరాన్ని అంటాయి. పండుగ సందర్భంగా గురువారం రాత్రి కాముని దహనం చేశారు. అనంతరం ఉదయం నుంచి చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిల్డ్రన్ పార్కులో మార్వాడీలు డీజె సౌండ్ మధ్య ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పట్టణంలోని యువకులు, గుంపులు గుంపులుగా తిరుగుతూ వారికి పరిచయం ఉన్నవారి దగ్గరకు వెళ్లి రంగులు చల్లు కుంటు హలీ సంబరాలు నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
శనివారం | 15 మార్చి 2025 | www.navatelangana.com

ఏప్రిల్ 20 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

ఏప్రిల్ 20 నుంచి 26 వరకు ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు జరగనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 26 నుంచి మే 3 వరకు ఇంటర్మీడియట్ వారికి ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు అని, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు అని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వెంకటస్వామిని, సెల్ నెం.8008403635ను సంప్రదించాలని సూచించారు.

నేడు ఖమ్మంలో భీమ్ దీక్ష ప్రారంభ సభ



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రతి యేటా స్వేరోస్ నెట్ వర్క్ అధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భీమ్ దీక్ష ప్రారంభ సభ నేడు ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ప్రారంభమవుతుందని స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమ్ దీక్ష ప్రారంభ సభకు స్వేరోస్ నెట్ వర్క్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, స్వేరోస్ నాయకులు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని సురేశ్ కుమార్ కోరారు.

నరేంద్ర మోడీ ఎర్ర జెండా లేకుండా చేస్తాననడం తగదు

- కేసీఆర్ పాలనలో తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం
- సాయుధ పోరాట యోధులు సీఎం గుర్తించాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

దేశంలో 2026 నాటికి ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గుట్టల్లో అనభేరి సింగిరెడ్డి అమరుల 77వ వర్ధంతి సందర్భంగా అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూషణ గట్లల్లో అమరులైన అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డితో పాటు మరో 10 మంది అమరుల సమాధుల వద్ద పూలమాలలు వేసి చాడ వెంకటరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదన్నారు. గత బీఆర్ఎస్ కేసీఆర్ పాలనలో తెలంగాణ సాయుధ పోరాట యోధులకు, తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సాయుధ పోరాట యోధుల పేరు చరిత్ర పుటల్లో లిఖించే విధంగా హైదరాబాద్‌లో అమరవీరుల స్మృతి వనం విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను సీఎం రెవంత్ రెడ్డి అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మండల కార్యదర్శి గడిపె మల్లేశ్, జాగీర్ సత్య నారాయణ, యెడల వనేష్ కిష్టపురం లక్ష్మణ్, అందే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన రాచకొండ రవీందర్ కుమారుడు విష్ణుమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్ళారు. గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువకులు కలిసి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు పరమాండ్ల మల్లేశం ఆధ్వర్యంలో హరీశ్ రావు సహకారంతో రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. విష్ణుమూర్తి తండ్రి రవీందర్ కు శుక్రవారం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

కామ దహన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

గురువారం రాత్రి కామ దహన వేడుకలను పట్టణంలో ప్రజల ఘనంగా నిర్వహించారు. వివిధ కుడళ్ళ వద్ద కట్టెలతో, పిడుకలతో పేర్చిన దానిని కాల్చి, దాని చుట్టూ పాటలు పాడుకుంటూ ప్రజలు తిరిగారు. హోలీకి ఒకరోజు ముందు కామ దహనాన్ని కాల్చడం సాంప్రదాయంగా వస్తుంది. ఇక్కడ కాలిన బూడిదను ప్రజలు ఇళ్లల్లో దాచుకోవడం తోపాటు, పంట పొలాలపై పురుగు పట్టకుండా చల్లుతుంటారు.

మతం పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్న బీజేపీ

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్ధిపేట

మతం పేరుతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తున్నదని, ఆ విషయాన్ని ప్రజలు గ్రహించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో హెూలీ పండుగ సందర్భంగా పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగ జమున తహసీబ్ లాంటి సిద్ధిపేటలో మతం పేరిట బీజేపీ చిచ్చు పెడుతున్నదని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా సిద్ధిపేటలో కుల మతాలకు ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. సిద్ధిపేటలో ఒకరి పండుగలకు మరొకరు శుభాకాంక్షలు తెలిపే సంస్కృతి ఇక్కడ ఉన్నదన్నారు. స్వార్థ రాజకీయాల కోసం కొందరు బీజేపీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, గ్యదరి మదు, గాయసుద్దీన్ హర్షద్ తదితరాలు పాల్గొన్నారు.

తాడిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-నంగునూరు



తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన నంగునూరు మండలం కొండం రాజు పల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సల్లూరి మోహన్ గౌడ్ రోజువారీగా గ్రామ సమీపంలోని తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో వెన్నుపూసకు తీవ్ర గాయమైనట్లు కుటుంబీకులు తెలిపారు. గీత కార్మికుడు చెట్టుపై నుంచి పడిన విషయం తెలుసుకున్న కుటుంబీకులు వెంటనే ఆయనను చికిత్స కోసం ఆస్పత్రి తరలించారు. కల్లు మీదనే ఆధారపడి అతని కుటుంబం జీవిస్తున్నారు .ప్రభుత్వం గీత కార్మికుని ఆదుకొని ఆర్థిక సాయం అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భూసేకరణలో ట్రిబుల్ ఆర్ పరుగు

- ఇప్పటివరకు 47,475 ఎకరాల భూమి సేకరణ
- ఇంకా తేలేని పరిహారం లెక్కలు
- మెదక్ జిల్లాలో 100 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం



నవతెలంగాణ-గజ్వేల్

ఒకపక్క రైతుల ఆందోళన మరోపక్క అధికారుల భూసేకరణ ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటివరకు భూసేకరణ 98శాతం పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే రైతులు, అధికారుల మధ్య పరిహారం లెక్కలు మాత్రం తేలడం లేదు. చాలామంది రైతులు భూములు ఇవ్వలేమని తేల్చి చెప్పుతున్నప్పటికీ పరిహారం ఆశలు చూపి భూ సేకరణ చేస్తున్నారు.

భూ సేకరణ పూర్తి

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం భూసేకరణ దాదాపు 98 శాతం పూర్తయింది. 43,825 ఎకరాల లక్ష్యానికి ఇప్పటికే 47,475 ఎకరాల భూమిని సేకరించారు. పరిహారం లెక్కలు తేలగానే భూమి స్వాధీనం చేసుకోవడం ప్రారంభిస్తారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం టెండర్ ప్రక్రియ ముందుకు వెళుతుంది. భూసేకరణ ప్రక్రియను అధికారులు దాదాపు పూర్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ, మెదక్ జిల్లా పరిధిలో రెవెన్యూ డివిజన్ల వారిగా ప్రత్యేక అధికారులను కార్యాలయం ఏర్పాటు చేసి భూ సేకరణ చేస్తున్నారు. చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్, అందోల్, జోగిపేట, సంగారెడ్డి కాలాల పరిధిలోని 84 గ్రామాల్లో 47,475 ఎకరాలను అధికారులు ఇప్పటివరకు సేకరించారు. అయితే ఇందులో మరో 100 ఎకరాల అటవీ, 650 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

రోడ్డు విస్తరణ

గతంలో రీజనల్ రింగ్ రోడ్డు అనుకున్న దాని కంటే కొంత పెరిగిందని అధికారులు చెప్తున్నారు. 1,61,518 కిలోమీటర్లు ఉంది. యాదాద్రి జిల్లాలో 61.1 కిలోమీటర్లు, సిద్దిపేట జిల్లాలో 31.71 కిలోమీటర్లు, మెదక్ జిల్లాలో 41,9 కిలోమీటర్లు, సంగారెడ్డి జిల్లాలో 26,7 కిలోమీటర్ల పొడుగునా రోడ్డు విస్తరిస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని రీజనల్ రింగ్ రోడ్డు పెద్ద భాగమే విస్తరిస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. సుమారు వంద కిలోమీటర్ల పైగానే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగనున్నట్లు తెలుస్తుంది.

తేలని పరిహారం.. రైతుల్లో హై టెన్షన్

రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ పూర్తి చేస్తున్న అధికారులు పరిహారం లెక్కలపై ఇంకా ఒక క్లారిటీకి రాకపోవడంతో రైతుల్లో ఆవేదన, ఆందోళన ప్రారంభమైంది. ఇప్పటికే అనేకసార్లు ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు నిరసన తెలిపారు. సిద్దిపేట జిల్లాలో బహిరంగ మార్కెట్లో సుమారు రూ.70 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు విలువ ఉంటుందని అధికారుల దృష్టికి రైతులు తీసుకపోయారు. భూముల విలువలను ప్రభుత్వ లెక్కల ప్రకారం మూడంతలు ఇచ్చేందుకు స్థానిక అధికారుల ద్వారా రైతులకు సమాచారం పంపుతున్నారు. రైతులు అభిప్రాయాలను ఆ విధంగా సేకరిస్తున్నారు. రైతులు మాత్రం మార్కెట్ రేటు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

మంత్రి, కలెక్టర్ మాటలు భేఖాతర్

- శనిగరం ప్రాజెక్టు కాలువలు పూడ్చిన పలువురు గ్రామస్తులు



నవతెలంగాణ-కోహెడ

సాక్షత్తు బీసీ, రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదారి చెప్పిన శనిగరం గ్రామస్తులు పట్టించుకోవడం లేదని వింజపల్లి, రాంచంద్రపూర్ గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పర్యటనకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కోహెడ మండలం వింజపల్లి, రాంచంద్రపూర్ రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని శనిగరం ప్రాజెక్టు నుంచి మోయాతుమ్మెద వాగు ద్వారా విడుదల చేయాలని వినతి పత్రం అందించారు. స్పందించిన జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ, డీఈకి పంటలు ఎండకుండా తక్షణమే నీటిని విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ మా ఊరు ప్రాజెక్టు నుంచి ఇతర గ్రామాలకు నీటిని విడుదల చేయ మని బీఆర్ఎస్ నాయకులు నీరు వచ్చే కాలువలో బండ రాళ్లు, మట్టిని వేసి కాలువలు పూడ్చి వేశారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులను సంప్రదింగా నీటి కాలువలు ధ్వాంసం చేసిన వారిపై చర్య లు తీసుకుంటామని పోలీసులకు సమాచారం అందించమన్నారు. కాగా మంత్రి పొన్నం, కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన కొందరు లెక్కచేయకుండా ప్రవర్తించి పంటలు ఎండేలా చేస్తున్నారని మండిపడుతున్నారు. నీటి విడుదల నిలిపివేస్తే సుమారు మూడు గ్రామాల్లో 500 ఎకరాల వరి పంట ఎండనుందని ఆందోళన వ్యక్తంచేశారు.

పల్లె ప్రకృతి వనానికి మరమ్మతులు

- పంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపిన యువత





నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గిళ్ళ గ్రామంలో పల్లె ప్రకృతి వనం నిర్వహణ లోపంతో మందు బాబులకు అడ్డగా మారిం ది. దీంతో నవతెలంగాణ దినపత్రిక 'పల్లె వనం..వికృత రూపం' శీర్షికతో బుధవారం వార్తను ప్రచురించింది. నవతెలంగాణ వార్తకు పంచాయతీ కార్యదర్శి కొంపల్లి వంశీధర్ స్పందించి గురువారం పల్లె ప్రకృతి వనం లోని పరిసరాలను శుభ్రపర్చి ప్రమాదకరంగా మారిన ప్రధాన ద్వారానికి మరమ్మతులు చేపట్టి పూర్తి చేశారు. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పల్లె వనాల్లో నిబంధనలు ఉల్లం ఘించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎంత ˇటివారినైనా ఉపేక్షించకుండా చర్యలు చేపట్టాలని యువత కోరుతున్నారు. పల్లె వనానికి మరమ్మ తులు చేపట్టి పూర్తి చేసిన పంచాయతీ కార్యదర్శి వంశీధర్, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన నవతెలం గాణ దినపత్రికకు గ్రామ యువత కృతజ్ఞతలు తెలిపారు.

వైఫల్యాలను ఎత్తిచూపొద్దా..?

- గజ్వేల్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-గజ్వేల్: ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం నేరమా అని ఎఫ్ డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల నుంచి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేసినందుకు నిరసిస్తూ శనివారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగంపై మాట్లాడి ప్రభుత్వ తీరును ప్రతిపక్షాలు ఎండగడితే అధికార పార్టీకి మింగుడు పడడం లేదని అన్నారు. గత 15 నెలల ప్రభు త్వం అన్ని విధాల వైఫల్యాం చెందిందని, దీన్ని అధికార పార్టీ జీర్ణించుకోవడంలేక, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి, మాజీ సర్పంచ్ మాస్ రెడ్డి, దయా కర్ రెడ్డి, వైస్ చైర్మెన్ జాకీర్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, మండలాధ్య క్షులు బెండ మధు, తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక ఎమ్మెల్యే నిధుల సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం

- సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

రాజకీయాలకతీతంగా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో ఎస్ సి కాలనీలో ఎమ్మెల్యే మంజూరు చేసిన రూ. 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో బుస్సాపూర్ నుంచి గుడికందుల వరకు బీటీ రోడ్డు చేసుకున్నామని తెలిపారు. గుడికందుల నుంచి వరదరాజు పల్లి వెళ్లే బీటీ రోడ్డు రెన్యూవల్ కోసం రూ.1.80 లక్షల నిధులు మంజూం య్యాయని చెప్పారు. గత ప్రభుత్వంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశామని అన్నారు. రానున్న రోజు ల్లో గుడికందుల గ్రామంలో ఎమైనా పనులు మిగిలి ఉంటే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ దూలం బైరాగౌడ్, మాజీ వార్డ్ సభ్యులు ప్రకాష్, లావణ్య, సంతోష, వెంకట్, రాములు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



ఈకో ఫ్రెండ్లి-రంగోత్సవం

నవతెలంగాణ-సిద్ధిపేట

హెూలీ పండుగ సందర్భంగా పట్టణ 39వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దీప్తి నాగరాజు చేపట్టిన ఈకో ఫ్రెండ్లి-రంగోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఉట్టి కొట్టారు. వార్డు ప్రజలతో కలిసి సహజసిద్ధంగా తయారు చేసిన రంగులతో హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. తర్వాత వార్డు ప్రజలతో కలిసి కాసేపు పాటలకు డ్యాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, డాక్టర్ స్వామి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట: రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వెల్ మండలంలోని కొడకండ్ల వద్ద కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ నుంచి విడుదల చేస్తున్న నీటిని పరిశీలించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వ రం ప్రాజెక్టు దండగ అన్న కాంగ్రెస్ నాయకులు నేడు కరువు కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారంగా పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దన్నారు. కేసీఆర్ హయాంలో కూడవెల్లి వాగు జీవనదిగా మారిందని, నేడు ఎండి పోతుందన్నారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొ య్యిలా ప్రాజెక్టు లు, ప్రధాన కాలు వలు పూర్తి చేసినా, వాటి లోకి నీళ్ల విడువడంలో పూర్తిగా విఫˇలమైందన్నారు. కేసీఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులతో పాటు ప్రధాన కాలువలు పూర్తి చేయ డం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గా గెలువగానే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలోని చిన్న కాలువలు పూర్తి చేసి చెరువు కుంటలు నింపి సస్య శ్యామలం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెల్లారని గుర్తు చేశారు. అలాగే అసెం బ్లీలో ప్రస్తావించారాని, మం త్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కూడవెల్లి వాగు ఎండిపోతుందని, ఎక్కువ మొతాదులో నీళ్ల విడిచి ఆదుకోవాలని కోరా రు. గాంధమలకు రెండు మాసాలుగా మల్లన్న సాగర్ నుండి నీటిని నిరంతరా యంగా విడుదల చేస్తు న్నారని, కూడవెల్లికి సైతం ఎక్కువ నీటి ని విడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు దుబ్బాక నియోజకవర్గం లోని ఉప కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తా మని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బండారు స్వామి గౌడ్, బిక్షపతి, కల్లెపు నరేష్ తది తరులు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్ధిపేట, దుబ్బాక డిపోల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఆర్టీసీకి సంబంధించిన సూచˇనలు, సలహాలు, సందేహాలు కొరకు నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శని వారం ఉదయం 11 గం టల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం కలదని, ప్రజలు, ప్రయా ణికు 99592 26271 నెంబర్ కు ఫోన్ చేసి సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి గజ్వేల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతి ముద్దు బిడ్డ ప్రజాసేవకులు ప్రముఖ నాయకులు ఇకముందు మరెన్నో జన్మదినోత్సవాలు నిర్వహించుకోవాలని భగవంతుణ్ణి వేడుకుంటున్నామని నీలం మధు ముదిరాజ్‌కు ప్రభుత్వంలో ఉన్నతమైన పదవిని ఇస్తూ గౌరవం ఇవ్వాలని కోరుకుం టున్నామన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు అందుకున్న కొన్నే జయమ్మ ముదిరాజ్ ను ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముదిరాజ్ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రదానకార్యదర్శి తలారి బిక్షపతి,గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, వర్గల్ అధ్యక్షుడు శ్రీరాం నర్సింలు, జగదేవపూర్ అధ్యక్షుడు రాగుల రాజు , మహిళ అధ్యక్షులు కొన్నే జయమ్మ, యువ జన అధ్యక్షులు హేమ సురేష్, సీనియర్ నాయకులు ఆగ్రారం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుండెపోటుతో యువకుడు మృతి

- భరోసానిచ్చిన యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ-రాయపోల్

యుక్త వయసులోనే గుండెపోటుతో వికలాంగుడైన బొడ్డు భాస్కర్ మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు భాస్కర్ గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాస్కర్ గతంలోనే రోడ్డు ప్రమాదానికి గురై ఎడమకాలు తీసివేశారని అప్పటినుంచి వికలాంగుడైన భాస్కర్ కుటుంబ సభ్యుల మీద ఆధారపడి జీవిస్తున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో భాస్కర్ మరణించడం చాలా బాధాకరణం. భాస్కర్‌కు భార్య లావణ్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. భాదిత కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి,గడ్డి వెంకటరెడ్డి, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్,కొంగరి శ్రీనివాస్, మాసాన్ పల్లి యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 15 మార్చి 2025 | www.navatelangana.com

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

నవతెలంగాణ సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హెూలీ సంబరాలు కొత్త బస్టాండ్ ముందుగాల కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సంబరాల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ , గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపురం జగన్ జిల్లా నాయకులు దండు నందకిషోర్ మన్నె సాగర్, సురేష్, యాదగిరి, బీఎస్పీ వినోద్,ఉదయ్, ప్రమోద్, పురుషోత్తం, రమేష్, నగేష్, సురేష్, సునీల్ గవాస్కర్, రమణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



ఘనంగా హోలీ సంబరాలు

- ఉమ్మడి జిల్లాలో గ్రామగ్రామాన, వాడవాడల్లో హోలీ సంబారాలు అంబరానంటినాయి.

హెూలీ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-సిద్ధిపేట

హోలీ పండుగ సందర్భంగా పట్టణంలో జరిగిన హెూలీ సంబరాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు దంపతులు పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జీవితాల్లో వెలుగులు నింపేది హోలీ

నవతెలంగాణ-సిద్దిపేట

అందరి జీవితాల్లో వెలుగులు నింపి, చెడుపై మంచి విజయంగా నిర్వహించుకునే పండుగ హోలీ అని, సప్త వర్ణాల రంగులు ఎన్నెన్నో రంగులను సృష్టించినట్లుగా, జీవితంలో ఎన్నో విజయాలకు దారులు ఉన్నాయంటూ హెూలీ పండుగ నిర్వహించుకుంటారని సిద్దిపేట కవులు అన్నారు. కవులు ఉండ్రాళ్ళ రాజేశం, వర్కోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, యాడవరం చంద్రకాంత్, రాచకొండ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాలు

నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంబరాల్లో నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణకు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, చిన్న పెద్ద పాల్గొని ఆనందంగా నిర్వహించుకునే పండుగ హోలీ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు కాలీముద్దీన్, బుచ్చి రెడ్డి, ఎల్లం యాదవ్, మంద పాండు, ముద్దం లక్ష్మి పూజల గోపి కృష్ణ, మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయంలో హోలీ సంబరాలు

నవతెలంగాణ-సిద్దిపేట

హెూలీ పండుగ సందర్భంగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరా శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయంలో హెూలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, గుండ్ల జనార్ధన్, తొడుపునూరి వెంకటేశం, పత్రి శ్రీనివాస్ యాదవ్, కోడూరు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



మర్కుక్‌లో ఘనంగా హోలీ సంబరాలు

నవతెలంగాణ-మర్కుక్

మండల ప్రజలకు మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, మాజీ మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మర్కుక్ మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి లు సోమవారం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హెూలి పండుగా సందర్భంగా ఒక్కరినోక్కరు రంగులు చల్లుతూ ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాలలో చిన్నారులు ఉదయం నుంచే గల్లీ గల్లీలో హెూలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు,వివిధ పార్టీల నాయకులు, తదితరులున్నారు.



తొగుట మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు



నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం రాజకీయ పార్టీల, కుల మతాలకతీతంగా ఆయా గ్రామాల్లో చిన్న, పెద్దలు, యువకులు అందరు పాల్గొని రంగులతో హోలీ సంబరాలు చేసుకున్నారు.

నంగునూరు మండలంలో హెూలీ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

హెూలీ పండుగను పురస్కరించుకొని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం మహిళలు, సబ్బండవర్గాలు, చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించుకున్నారు. నంగునూరు మండల కేంద్రంలో సొసైటీ చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కోల సునీత మహేందర్ గౌడ్, సిరికొండ మణి, దేవులపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల మండలంలో హోలీ పండుగ వేడుకలు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద యువతి యువకులు అధికారులు ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ వేడుకలను నిర్వహించుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



హుస్నాబాద్‌లో హోలీ సంబరాలు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం హోలీ సంబరాలను ప్రజలు ప్రజా పతినిధులు పోలీస్ అధికారులు సంబరాలను నిర్వహించుకున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా పరస్పరం సంప్రదాయ రంగులు చలుకొని శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో మహిళలు సైతం రంగులు చల్లుకుంటూ కూలి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెూలీ వేడుకల్లో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బంక చందు, పక్కన పెట్టు మాజీ జెడ్పీటీసీ భూక్యమంగా, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మండలంలో హోలీ సంబరాలు



నవతెలంగాణ-గజ్వేల్

మనుషుల మధ్య మనస్పార్ధాలను దూరం చేసేదే రంగుల హోలీ అని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్లో నిర్వహించిన పండుగ సంబరాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నుండి పెద్ద ఎత్తున యువత కార్యకర్తలు పాల్గొని హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, నక్క రాములు గౌడ్, సురేష్, మార్కెట్ డైరెక్టర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో.

గజ్వేల్ పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించుకున్నారు.



సూర్య నమస్కారాల బృందం ఆధ్వర్యంలో

హెూలీ పండుగ సూర్య నమస్కారాల బృందం ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిర్వహించిన రంగుల పండుగ అంబరానంటింది. మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, సూర్య నమస్కారాల బృందం సభ్యులు పెద్ద ఎత్తున సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. హెూలీ పండుగ సూర్య నమస్కారాల బృందంలో ప్రతి ఏట భారీ ఎత్తున ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని చెప్పారు.



రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో ఉత్సాహంగా హోలీ సంబరాలు



నవతెలంగాణ-రాయపోల్

హోలీ పండుగ సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే రాయపోల్ మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హోలీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా వివిధ రంగులను స్నేహితులపై, కుటుంబ సభ్యుల, బంధువులపై చల్లుకుంటూ ఎంతో





ఉత్సాహంగా నిర్వహించుకునే పండగ. కాబట్టి ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటారు.

దౌల్తాబాద్ మండల కేంద్రంలో

దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హెూలీ సంబరాలలో సంతోషంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు అంటారని పిల్లలు మంచి మార్గంలో నడిచి భవిష్యత్తులో గొప్ప గొప్ప స్థాయిలో ఎదగాలంటే వారికి బాల్య దశ నుండే సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువల నేర్పించాలని ఆ బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైన ఉంటుందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు, యువకులకు నేర్పిస్తూ కష్టపడి చదివే తత్వాన్ని ఏర్పర్చాలని సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా అందరం కలిసి ఉల్లాసంగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపామన్నారు.